# తుదిపలుకు

పాఠక మహాశయులకు,

విరోధి నామ సంవత్సరములో అందరికీ ఆనందము, ఆరోగ్యము, విజ్ఞానము, ఐశ్వర్యము, శాంతి సమకూరాలని మరొక్కసారి సంఘమిత్ర శుభాకాంక్షలను అందజేస్తున్నది. సంఘమిత్ర జనవరి సంచికలోని శీర్షికల గురించి పాఠకుల అభిప్రాయములకు, సూచనలకు ధన్యవాదములు. కొంతమంది పాఠకులు పదచదరంగం, సమస్యల'తోరణం'! చెప్పుకోండి చూద్దాం! లకు సరియైన సమాధానములు పంపినవారికి బహుమతినివ్వడానికి ముందుకు రావడం మాకూ, మీకూ కూడా శుభవార్త. మార్చి నెలలో జరిగిన గణితము నేర్పే పద్ధతులకు సంబంధించిన సదస్సులో ప్రస్తావనకు వచ్చిన విషయములను ఆధారముగా చేసికొని **'మేథమేటిక్స్'** శీర్షికను తిరిగి ప్రారంభిస్తున్నాము.

సంఘమిత్రలోని సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం!, బాలమిత్ర వంటి శీర్షికలకు సరియైన సమాధానములు పంపినవారికి బహుమతిని ఇవ్వడానికి స్నేహితులను, సంఘమిత్ర శ్రేయోభిలాషులను ముందుకు రావలసినదిగా కోరుతున్నాము. వివిధ సంస్థలు - వారివారి సంస్థ ఆశయములను తెలియజేస్తూ, ఒక పేజీకి మించకుండా ప్రకటనను పంపుతూ, ఏదైనా అంశమునకు బహుమతిని అందజేయవచ్చు. అది ధనరూపేణాగాని, వారి సంస్థను తెలియజేసే ఏ వస్తువైనా, బహుమతి గ్రహీతకు ఉపయోగపడేదిగా ఉంటే చాలు. వివరములకు (314) 395-9516 కి ఫోన్ చెయ్యండి.

గత సంచికలోని పద'చదరంగం', చెప్పుకోండి చూద్దాం!, సమస్యల'తోరణం', "Kids Crossword" లను సాధించడానికి ప్రయత్నం చేసిన వారందరికి మా అభినందనలు. ఈ సంచికలోని పద'చదరంగం', సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం! సమాధానములు జూన్ 15 వ తేదీ లోగా ఇ-మెయిల్ ద్వారాగాని, తపాలా (Postal) ఉత్తరము ద్వారా గాని క్రింది నీయబడిన E-mail లేదా Postal చిరునామాకు పంపగలరు. విజేత అయ్యేందుకు గడువులోపల సమాధానములు పంపవలసి ఉంటుంది. ప్రయత్నించండి మరి. విజయోస్తు!

**గమనిక**: సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ **జూన్ 15**.

సంపాదక బృందం.

మా చిరునామా:

Editor, Sanghamitra,
12176 Vivacite Walk, Apt# B,
Saint Louis,
MO 63146.

Phone : (314) 395-9516

E-mail :
susri@sanghamitra.org
లేదా
ainapura@yahoo.com